తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
23 ఏప్రిల్ 2025
పేజీలు : 08






# మురుగు నుంచి మోక్షం

## 24 గంటల్లోనే దుర్వసన చింతా తీర్చిన హైడ్రా

### ఊపిరి పీల్చుకున్న రామచంద్రయ్య కాలనీవాసులు




హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :

ఫిర్యాదు స్వీకరించిన 24 గంటల్లోనే మురుగు సమస్యకు హైడ్రా పరిష్కారం చూపింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం మల్లంపేటలోని రామచంద్రయ్య కాలనీకి మురుగు ముప్పును తొలగించింది. చెన్నం చెరువు నుంచి రేళ్లకుంటకు వెళ్లే కాలువకు మధ్యలో ఆటంకాలు సృష్టించడంతో రామచంద్రయ్య కాలనీలో కొంత భాగం మురుగు ముప్పును ఎదుర్కొంది. మీటరుకు పైగా ఇళ్లు మురుగులో మునిగిపోవడంతో అక్కడి నివాసితులు ఇళ్లను ఖాళీ చేయాల్సి వచ్చింది. మురుగు నీటిలో మా ఇళ్లు నీట మునిగాయని.. నెల రోజులుగా ఇళ్లు ఖాళీ చేసి బయట తలదాచుకుంటున్నామని రామచంద్రయ్య కాలనీ వాసులు హైడ్రా ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని చెన్నం చెరువు కు నిజాంపేట మున్సిపాలిటీ మురుగు నీరు వచ్చి చేరుతోందని.. ఆ నీరు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రేళ్లకుంటకు చేరాల్సి ఉండగా ఆటంకాలు ఏర్పడ్డాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. రామచంద్రయ్య కాలనీకి పక్కన లే ఔట్ వేసిన వారు కాలువను మూసేయడంతో ఈ ఇబ్బంది తలెత్తిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. ఈ ఫిర్యాదును గూగుల్ మ్యాప్స్‌తో పాటు శాటిలైట్ ఇమేజీలలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం హైడ్రా అధికారులు అక్కడకు చేరుకుని మురుగు కాలువను పునరుద్ధరించారు. దీంతో రామచంద్రయ్య కాలనీలో నిలిచిన మురుగు నీరు బయటకు వెళ్లింది. ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా 24 గంటలలోపే పరిష్కారం లభించడం పట్ల రామచంద్రయ్య కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



మెయిన్‌లో

## హైడ్రా వాదన నిజం..

- బతుకమ్మ కుంటకు న్యాయం
- చారిత్రక తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు

### సింగరేణి-ఆర్‌వీఎన్‌ఎల్ ఒప్పందం

## ఫెడరల్ స్ఫూర్తికి నిదర్శనం

- రాష్ట్రాల పరస్పర సహకారంతో ఇంధన రంగంలో విప్లవం
- వచ్చే నెల 2వ వారంలో సింగరేణి థర్మల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- త్వరలో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు, ఎండీ నియామకం
- రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భేటీ

మెయిన్‌లో



దేశంలో ఇంధన రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్రాల మధ్య సహకారం కీలకమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలంగాణలోని సింగరేణి కొలియరీస్, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగమ్ (ఆర్‌వీయూఎన్‌ఎల్) మధ్య 3,100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఒప్పందాన్ని ఉదాహరణగా చెప్పారు. ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్‌తో భట్టి మంగళవారం సమావేశమయ్యారు. ఈ ఒప్పందం సోలార్, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు.

### పారదర్శకంగా ఇందిరమ్మ

## ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ఎల్ఆర్ఎస్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



మెయిన్‌లో

## రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కత్తులతో బెదిరించి దోపిడి



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(జనంసాక్షి):** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు బీభత్సం సృష్టించారు. రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ తెలిపిన ప్రకారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిఎన్టి కాలనీలోని ఉదయమే షకీరుద్దీన్ అనబడే దంపతుల ఇంట్లోకి నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి కత్తులు చూపించి చంపేస్తామంటూ భయభ్రాంతులకు గురిచేశారు. ఇంట్లోని బీరువా నుంచి 6 తులాల బంగారం, 20 తులాల వెండి, 20వేల నగదును తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. నిందితులను పట్టుకోవడానికి పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు.

## అశోక వన్ మాల్లో సిబ్లింగ్స్ పిల్లల ఫ్యాషన్ వాక్

• ఫ్యాషన్ నైపుణ్యాన్ని ప్రదర్శించిన చిన్నారులు

**ఖైరతాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** అశోక డెవలపర్స్, బిల్డర్స్ లిమిటెడ్ యొక్క వెంచర్, కూకట్ పల్లిలోని ఐడిఎల్ చెరువు సమీపంలోని అశోక వన్ మాల్, ది సిబ్లింగ్స్ కిడ్స్ ఫ్యాషన్ వాక్ ను నిర్వహించినట్లు అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ ఎండీ ఎన్.జైదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ ఆత్మవిశ్వాసంతో కూడిన నడకతో, ఆకర్షణీయమైన దుస్తులను ధరించి, ప్రత్యేకమైన బంధం, నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో పిల్లలు ఫాషన్ వాక్‌కు హాజరైన ప్రతి ఒక్కరి మనసు దోచుకున్నారని అన్నారు. పిల్లలు తమ ఆత్మవిశ్వాసంతో కూడిన నడక, ఆకర్షణీయమైన వస్త్రాలతో ప్రేక్షకులను ఆకర్షించారన్నారు. తో బుట్టువుల మధ్య నిజమైన బంధం, స్నేహపూర్వకత ఈ కార్యక్రమానికి ఒక ప్రధాన ఆకర్షణగా మారిందని, ఇది కార్యక్రమానికి హాజరైన వారందరికీ నిజంగా హృదయాన్ని కదిలించే అనుభవంగా మారిందన్నారు. ఉత్సాహం, చిరునవ్వు, మరపురాని క్షణాలతో నిండిన వాతావరణాన్ని సృష్టించారని, ఈ కార్యక్రమం కుటుంబ బంధాల ప్రాముఖ్యతను వెల్లడించిందన్నారు. పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించుకోవడానికి ఒక వేదికను అందించిందన్నారు. ఈ కార్యక్రమ ఫ్యాషన్ భాగస్వామి అయిన రిలయన్స్ ట్రెండ్స్, ఫ్యాషన్ వాక్ లో పాల్గొ న్న పిల్లలందరికీ ఆకర్షణీయమైన దుస్తులను అందించిందని తెలిపారు. మార్చి 8 నుంచి ఏప్రిల్ 6 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి మేక్ మై హెూమ్, డెకాథ్లాన్ బహుమతులను అందించాయని చెప్పారు.

## 15 రోజుల్లో మండల యూత్ కాంగ్రెస్ కమిటీల పూర్తి

• మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ పటేల్



**మర్పల్లి ఏప్రిల్ 22(జనంసాక్షి):** 15 రోజుల్లో యువజన కాంగ్రెస్ కమిటీ లను పూర్తి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్ పటేల్ తెలిపారు. మంగళవారం యువజన కాంగ్రెస్ మండల కార్యవర్గ సమావేశాన్ని మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నిఖిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, మండల యువ నాయకు లు పాల్గొన్నారు. త్వరలోనే మండల యువజన కాంగ్రెస్ కమిటీల పూర్తి చేస్తామని, ఆసక్తి కలిగిన వారు పార్టీ కోసం పనిచేసే యువత పూర్తి వివరాలను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నందు ప్రకాష్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిబాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ కుమార్, వసంత్, శ్రీనివాస్, ఆరిఫ్, ప్రశాంత్, హనుమంత్ రెడ్డి, రాకేష్, మహిపాల్, లింగం, శివ, వెంకట్, వీరారెడ్డి, రత్నం, ప్రభు, కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ప్రభుత్వ పాఠశాలలు



**షాద్ నగర్ (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేటు ఆసుపత్రులకు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పేద ప్రజలకు పేద విద్యార్థులకు విద్య వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చటన్ పల్లి మాజీ కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్ అన్నారు కార్పొరేట్ తరహా సేవలతో పాటు అదునాతన సౌకర్యాలతో ముందుకెళ్తుందని వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రైవేటు స్కూల్స్ లాగా ప్రభుత్వ పాఠశాలలోని అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఆర్య చరణ రూపొందించడం అదేవిధంగా ప్రభుత్వ ఆస్పత్రులలో ఓపి ఐపీ విధానంలోనూ పెద్ద ఎత్తున మార్పులు తీసుకొచ్చి ప్రైవేటు తరహాలో నేరుగా ఆన్లైన్లోనే రోగులకు ఓపీ స్లిప్పులు ఇచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందని ఇది పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డికి షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేటీఆర్




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఈనెల 27న వరంగల్‌లో జరగనున్న బిఆర్ఎస్‌పార్టీ రజితోత్సవానికి అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున రావాలని కోరుతూ 126 డివిజన్ కార్పొరేటర్ కొలుకులు జగన్ రూపొందించిన గోడ ప్రతులను మంగళవారం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ,విజయ శేఖర్ గౌడ్, హేమలత సురేష్ రెడ్డి, మహమ్మద్ రఫీక్, డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమకు ఉద్యోగ భద్రత కల్పించాలి




**ఉప్పల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** తెలంగాణలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఓయూ పరిపాలన భవనం ముందు సోమవారం నిరవధిక సమ్మెకు దిగారు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు. తమకు ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతనే విశ్వ విద్యాలయాల ఆధ్యాపక నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు


**వర్త్య విఠల్ నాయక్ దంపతులను ఆశీర్వదించిన ప్రముఖులు**

**తాండూరు ఎప్రిల్ 22(జనంసాక్షి):** మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మరియు వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ దంపతుల 25సంవత్సరాల పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని వినాయక పంక్షన్ హాల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు .జరుపుకున్నారు.ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలు,తన అభిమానులు, ఆసుపత్రి వైద్యులు కుటుంబ సభ్యులు తదితరులు హాజరై పూలమాలలు ,శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొని అరగించారు.ఈ వేడుకలో కుటుంబ సభ్యులు తన కుతూరు ప్రశాంతి, అల్లుడు సురేష్ నాయక్ ,రవి కుమార్ దంపతులు, తదితరులు ఉన్నారు.





## ఎండ వేడికి ఉడికిన గుడ్డు.. గృహిణి షాక్



**ఉప్పల్ ఏప్రిల్ 22(జనంసాక్షి):** వేసవిలో కొందరు రోడ్లపై ఎండలో ఆమ్లెట్ వేయడం లాంటివి చూస్తుంటాం. కానీ, ఎండ వేడికి ఏకంగా ఎగ్ ట్రేలో కోడిగుడ్డు ఉడికిన ఘటన ఉప్పల్ గణేశ్నగర్ లో మంగళవారం చోటుచేసుకుంది. చికెన్ దుకాణం నుంచి ఎగ్ ట్రే కొనుగోలు చేసిన స్థానిక మహిళ మౌనిక. కోడిగుడ్డు ఆమ్లెట్ వేద్దామని చూడగా ఒక కోడిగుడ్డు ఉడికి ఉండడంతో షాక్ అయ్యారు. ఎండవేడికి ఏకంగా కోడిగుడ్డు ఉడికిందని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎండ తీవ్రతకు ఈ ఘటన నిదర్శనం.

## నాగపురి రమేష్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలి



**ఓయూ ఏప్రిల్ 22(జనంసాక్షి):** క్రీడలను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్న జూనియర్ ఇండియా అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్‌ను వెంటనే విధుల నుంచి తొలగించి సీబీఐ చేత విచారణ జరిపించాలని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ సలిగంటి వినోద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సలికంటి వినోద్ మాట్లాడారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ అన్న



**హయత్ నగర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** హైదరాబాద్ నగరంలోని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. నాగరాజు గౌడ్, డ్రైవర్ ఏఆర్‌పీసీ రామకృష్ణ ఒక అనూహ్య సంఘటనలో తమ సేవా తత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను చూసిన వెంటనే వారు తమ పెట్రోలింగ్ వాహనాన్ని అంబులెన్స్‌లా మార్చి, మానవత్వంతో స్పందించారు. ఆలస్యం చేయకుండా ఆమెను సమీప ఆసుపత్రికి అత్యవసర చికిత్స కోసం తీసుకెళ్లారు. ఈ ఘటనలో పోలీసుల వేగవంతమైన స్పందన ఒక జీవితాన్ని కాపాడింది. కేవలం విధిగా కాకుండా, మానవతా దృష్టితో స్పందించిన ఈ కార్యాచరణ ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసాన్ని మరింతగా పెంచింది. రాచకొండ పోలీసు శాఖ ఈ విధంగా తన సేవాతత్వాన్ని నిరూపించుకుంటోంది.

## రహదారిపై విరిగిపడ్డ చెట్టును తొలగించిన ఎస్.ఐ



**బషీరాబాద్, ఏప్రిల్ 22(జనంసాక్షి):** బషీరాబాద్ మండల పరిధిలో నవల్గా గేటు సమీపంలో అకాల వర్షాలకు,ఈదురు గాలులకు రోడ్డుపై పడిన చెట్లను దగ్గర ఉండి ఎస్.ఐ పి.శంకర్ స్థానికుల సహాయంతో చెట్టును తీయించడం జరిగింది.పోలీసులు అవసరమైన సమయంలో సామాజిక స్పృహను చాటుకుంటున్నారు. అందుకు బషీరాబాద్ ఎస్.ఐ పి.శంకర్ నిదర్శనమని,గ్రామస్తులు వాహనదారులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ విప్లవ కిరీటం లెనిన్ ఘన నివాళులు



**హయత్ నగర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ప్రపంచ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు, సోషలిజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన, సోవియట్ యూనియన్ వ్యవస్థాపకుడు వ్లాదిమిర్ ఇల్యీచ్ ఉల్యానోవ్ లెనిన్ 155వ జయంతిని పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి పాల్గొని, కామ్రేడ్ లెనిన్ చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రతీ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలున్నాయో విశ్లేషించాలి లేకపోతే ప్రజలు మోసపోతూనే ఉంటారు" అని లెనిన్ హెచ్చరికను గుర్తుచేస్తూ, ప్రజలలో రాజకీయ అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మార్క్సిజాన్ని పునరుజ్జీవింపజేసి, లెనినిజంగా అభివృద్ధి చేసిన ఘనత లెనిన్‌దేనని, ఆయన ద్వారానే శ్రమజీవుల ప్రభుత్వాన్ని స్థాపించడం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల కార్యదర్శి కొప్పుల సరిత, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎ.రాములు, కొండె రాజు, ఎ.మమత, ముత్తయ్య, యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌ట్రా కోర్సుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న అరోర కాలేజి

- రెండు రోజుల నుండి క్లాసులు బహిష్కరించిన పట్టింపులేని యాజమాన్యం



**బోడుప్పల్ (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్‌లోని అరోర పీజి కాలేజిలో యాజమాన్యం ఎక్స్‌ట్రా కోర్సుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తుందని విద్యార్దులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్దులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కట్టాల్సిన ఫీజులు కట్టామని ఎక్స్‌ట్రా కోర్సులు ఉన్నాయని వాటి కోసం ఇంకా 33 వేల రూపాయలు కట్టాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.మొత్తం కాలేజిలో ఎంసీఏ,ఎంబీఏ కలుపుకొని సుమారు మూడు వందల మంది విద్యార్దులం ఉంటామని ఒక్కొక్కరి వద్ద నుండి ముప్పై మూడు వేలు వసూలు చేసి దండుకోవాలని చూస్తున్నారని,కట్టాల్సిన ఫీజులే మా తల్లితండ్రులు నానా ఇబ్బందులు పడి కడుతుంటే మరలా అదనపు ఫీజులు అడగడం తగదని అన్నారు. ప్రత్యేక కోర్సులు ఉంటాయని ఏనాడు మాకు చెప్పిన దాఖలాలు లేవని,తరగతులు కూడ నిర్వహించకుండ కేవలం సర్టిఫికేట్ ఇస్తాం అని ఫీజు వసూలు చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. దీనిపై పీజి చేస్తున్న విద్యర్దులందరం రెండు రోజుల నుండి క్లాసులు బహిష్కరించి న్యాయం చేయాలని కాలేజి ఆవరణలో శాంతియుతంగా దర్నా చేస్తున్నా యాజమాన్యానికి కనువిప్పు కలగడం లేదని వాపోయారు.అదనంగా ఫీజులు అడగకుండా సజావుగా క్లాసులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి సన్మానం

- పాల్గొన్న కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి



**పెద్దెముల్ ఏప్రిల్ 22(జనంసాక్షి):** పదవి విరమణ పొందిన మాంబాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సరితను ఘనంగా సన్మానించిన కోటిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, మంగళవారం తాండూర్ లోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో వీడ్కోలు సమావేశనికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ,ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు. పదవీ విరమణ పొందిన సరిత మంబాపూర్ పాఠశాలలో 10 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు. అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఘనత సరితదే అన్నారు. ఉపాధ్యాయురాలిని సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత10 సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.మంబాపూర్ ప్రకాశం. గ్రామ కమిటీ అధ్యక్షుడు మైపుస్.యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి. ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుంది



**చంపాపేట్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఈనెల 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ రాష్ట్రానికి వెలుగునిస్తుందని యకుత్‌పురా నియోజకవర్గం పార్టీ ఇంచార్జి సామ సుందర్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్ జిల్లా యకుత్‌పురా నియోజకవర్గంలో పలు డివిజన్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి, అనంతరం రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ ఒక గొప్ప ఆశయం కోసం ఆవిర్భవించి ఆ ఆశయాన్ని సాధించిన ఏకైక పార్టీ అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీగా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరంలో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎప్రిల్ 27న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు, యాకుత్‌పురా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ పరిధిలోని భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండాను ఆవిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకుఅభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ గారి స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ ఐ ఎస్ సదన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు సంతోష్‌నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, ఐఎస్ సదన్, గౌలిపురా, కుర్మగూడ డివిజన్ నాయకులు భాస్కర్ రెడ్డి, నర్సింగ్ రావు, సాయిబాబా, ప్రవీణ్ కార్యకర్తలు పెద్దలు అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## తల్లిదండ్రులకు పాదాభి వందనాలు చేసిన విద్యార్థులు








**జిల్లేడుచౌదరి గూడ(జనంసాక్షి):** జిల్లెడు చౌదరి గూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దక్ష పాఠశాల ఆవరణలో సోమవారం నాడు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదాభివందనాలు చేశారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు పాద పూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. పిల్లలకు విలువలతో కూడిన విద్య చాలా అవసరం పిల్లలకు సంస్కారం సంప్రదాయం మనం నేర్పిస్తేనే తెలుస్తుందని పేర్కొన్నారు. దక్ష పాఠశాలలో విలువలతో కూడుకున్న విద్యని విద్యార్థులకు అందించడం జరుగుతుందని చిన్నప్పుడు నేర్చుకున్న ఆచార సంప్రదాయాలను మెరుగు పరచుకొని ఎదగాలని తెలిపారు. దక్ష పాఠశాల విద్యార్థులకు నేర్పిస్తున్న ఆచార సంప్రదాయాలు చాలా మెరుగైనవి ప్రతివిద్యార్థి తల్లి దండ్రులను గౌరవిస్తూ వారి ఆశీర్వాదాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో రాత్రివేళ ఆపరేషన్ చపుత్రా

- తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు
- ప్రజల భద్రతే మా ప్రథమ లక్ష్యం
- సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్




**హయత్‌నగర్ (జనంసాక్షి):** రాచకొండ పోలీస్ కమిషనర్ సూచనల మేరకు, హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. నాగరాజుగౌడ్ సారథ్యంలో రాత్రి సమయంలో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రోడ్డుపై అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు, ట్రిపుల్ రైడింగ్ చేసే వారిపై ప్రత్యేకదృష్టి సారించడంతో పాటు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై కూడా పరిశీలనలు చేపట్టారు. సంబంధిత వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పెట్టి కేసులు నమోదులచేసి విడుదల చేశామన్నారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను త్వరలో బైండోవర్ చేయనున్నామని, నిబంధనాలను ఉల్లంఘించిన వారిపైన కఠినచర్యలు తప్పవని గుర్తుచేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిపై చర్యలు తప్పవు, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరు. ప్రజల రక్షణే మా ప్రధాన లక్ష్యం అని వారు స్పష్టం చేశారు. ఈ చర్యలు ప్రజల భద్రతను మెరుగుపరచడంలో భాగంగా తీసుకున్నవని, పోలీసుల సేవా ధోరణిని ప్రజల్లో నమ్మకం పెంచడానికి గానూ ఈ కార్యక్రమాలు సహకరిస్తాయని వారు అన్నారు.

## కార్మిక చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకోవాలి

- దేశవ్యాప్తంగా కార్మిక సమ్మేలనజ నిర్వహిస్తాం
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్



**శంషాబాద్,ఏప్రిల్ 22 (జనంసాక్షి):** శంషాబాద్ మండల కేంద్రంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో సిఐటియు కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. అనంతరం మే డే వాల్ పోస్టర్ను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ సిఐటియు నాయకులతో కలిసి విడుదల చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ మాట్లాడుతూ శంషాబాద్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో పట్టణాలలో మే డే సందర్భంగా కార్మిక దినాన్ని సంబరంగా జరుపుకోవాలి. ఎర్రజెండాలు రెపరెపలాడాలి ప్రపంచకార్మికులందరూ ఏకమై రక్త తర్పణ ప్రాణ త్యాగాలు చేసి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 లు కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడమే కాకుండా నాలుగు కొత్త చట్టాలను తెచ్చి కార్మిక చట్టాలను కాలరాశి కార్మికులకు ఏ హక్కు లేకుండా చేయడమే ఈ కేంద్ర ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు.ఈ నాలుగు లేబర్‌కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా ఈ మేడే జరగబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు జయేందర్, మండల కమిటీ సభ్యులు యాదమ్మ, రావేలా సంపత్ ,సత్తయ్య ,గోపాల్ ,శీను ,సాగర్ సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, ఏప్రిల్ 22(జనంసాక్షి):** ఈ నెల 27 వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో వరంగల్ బహిరంగ సభ విజయవంతం కావాలని ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె చలో వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సభ విజయాన్ని లక్ష్యంగా చేసుకొని కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కలిగించేలా పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శరణ్ గిరి, యాదగిరి గౌడ్, చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్, అఫ్జల్, అరుణ్, శోభన్ బాబు, లోకేష్, సతీష్ జామా, సాజిద్, జావిద్, మహేష్, రేణుక, శ్వేత, సాయిలత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## శృతిలయ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థి మొదటి ర్యాంకు



**చేవెళ్ల,ఏప్రిల్ 22 (జనంసాక్షి):** చేవెళ్ల తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల చేవెళ్లలో శృతిలయ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నది. మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర మొదటి ర్యాంకు 468/470 సాధించడం జరిగింది. చేవెళ్ల ప్రముఖ నాయకులు విద్యార్థిని శృతులయను అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో కార్తికేయ కళాశాల ప్రభంజనం

గ్రామీణ ప్రాంతాల్లో తిరుగులేని విజయం

**ఇబ్రహీంపట్నం ,(జనంసాక్షి):** ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో కార్తికేయ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఇబ్రహీంపట్నంకు చెందిన ముల్లు రోహిణికి 992/1000 , కప్పాపహాడ్ కు చెందిన ఉప్పుంతల వైష్ణవికి 992/1000, ఆకులమైలారంకు చెందిన కదారి శ్రావణి కి బైపీసీ లో 988/1000 , ఇబ్రహీంపట్నంకు చెందిన ఇంద్రకంటి ప్రీతిక కి సిఇసి లో 974/1000 ,ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో దూది ప్రియమణి ఇబ్రహీంపట్నం కి 466/470, దొంతరమోని వైష్ణవి ఖానాపూర్ కి 465/470, సాప్పరి అమూల్య ఇబ్రహీంపట్నం కి 465/470 , బైపీసీలో ఓరుగంటి మనీష జాపాల కి 436/440 మార్కులు, సిఇసిలో మేడారం దీప్తి ఎలిమినేడు కి 484/500 అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకాంత్, మరియు అధ్యాపక బృందం విద్యార్థులను ఘనంగా సన్మానించారు









## ఇంటర్ పరీక్షలలో 'రెసోనెన్స్' అత్యుత్తమ ఫలితాలు

- అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల లో 'రెసోనెన్స్' సత్తా చాటింది. జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించి టాప్ ఫైవ్లో 119 మంది, టాప్ టెన్లో 507 మంది విద్యార్థులు నిలిచారు. ఈ ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులను రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ ఏడాది అన్ని స్ట్రీముల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు. రెసోనెన్స్ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ప్రీమియర్ ఇనిస్టిట్యూట్‌గా పేరు పొందిందన్నారు. ఐఐటీ, నీట్ ఎన్ఐటీ వంటి ఇంజినీరింగ్, మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకులను సాధించే విద్యార్థులను తయారు చేస్తుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు యేలకంటి వైశాలి (2559128100), బొల్లు శ్రీనిధి (2559129925), గూడే శ్రీనివాస కార్తికేయ (2560132589), ఎం సాయి శివాని (2559125774), పొలంపల్లి రక్ష మహి (2559253622), పోతన లలిత (2558277830).

## సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకున్న వర్ధ్య కిష్టమ్మ విఠల్ నాయక్ కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**తాండూరు ఏప్రిల్ 22(జనంసాక్షి):** పట్టణంలోని వినాయక కన్వెన్షన్‌లో వినాయక గ్రూప్ అధినేత విట్టల్ నాయక్ దంపతులు జరుపుకుంటున్న వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దంపతులు ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వార్షికోత్సవ మహోత్సవం లో సీనియర్ నాయకులు రాష్ట్ర ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ జర్నలిస్ట్ రాంచందర్,పలువురు ప్రముఖులు, యువ నాయకులు బిర్కెట్ రఘు, భగవాన్, అయ్యుబ్, యాలేటి శ్రీనివాస్, సిద్ధూ, సంకేత్, చెన్నారం శేఖర్, ఆనంద్,కుటుంబ సభ్యులు ప్రశాంతి ,సురేష్, రవి తదితరులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న చీర్యాల లక్ష్మి నరసింహస్వామి ఆలయం

- ఈ నెల 24 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**కీసర, ఏప్రిల్22 (జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం చీర్యాల గ్రామంలో భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న లక్ష్మీ నృసింహస్వామి సప్తదశ (17వ) వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 24 నుండి 27 వరకు జరుగనున్నాయి. నగరం నలుమూలల నుండి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ గౌడ్, ధర్మకర్త శ్రీహరి గౌడ్ తెలిపారు. ఆహ్వాన పత్రికలను మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ఇచ్చి ఆహ్వానించినట్లు తెలిపారు. భక్తులను, ప్రజలను ఆహ్వానించినట్లు అన్నారు. బ్రహ్మోత్స వాలను అంగరంగ వైభవంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో విజయదుందుభి మోగించిన వాసవి రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు




**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఇంటర్ ఫలితాల లో ఇబ్రహీంపట్నం వాసవి రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో విజయ దుందుభి మోగించారు వాసవి కళాశాల గ్రామీణ విద్యార్థులు. స్టేట్ ఎంపీసీ గ్రూప్ లో 467/470 మార్కులుతో స్టేట్ మూడో ర్యాంక్ 400 పైలుకు మార్కులు గల విద్యార్థులు 62 మంది ఉన్నారు ఇంటర్ ఒకేషనల్ గ్రూపులో 489/500మార్కులుతో స్టేట్ మొదటి ర్యాంకు ఇబ్రహీంపట్నం వాసవి కళాశాలదే 400 పైన మార్కులు సాధించినటువంటి మా ఒకేషనల్ విద్యార్థులు సుమారు 162 మంది విద్యార్థులు ఉన్నారు .ఉన్నత ఫలితాలను సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేఖర్ ,కళాశాల ప్రిన్సిపాల్ విక్రమ్, కళాశాల అధ్యాపక బృందం సుధాకర్, రవి, నిఖిల్, కృష్ణ, శోభ, సుస్మిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుపై ఢిల్లీలో ఉద్యమ జ్వాల

- బత్తుల సిద్దేశ్వర్ నిరాహార దీక్షకు 21వ రోజు




**అల్వాల్, ఏప్రిల్ 22(జనంసాక్షి):** బీసీ హక్కుల సాధన కోసం ఢిల్లీలో కొనసాగుతున్న ఉద్యమం రోజు రోజుకీ తీవ్రరూపం దాలుస్తోంది. బీసీ నేత శ్రీ బత్తుల సిద్దేశ్వర్ చేపట్టిన నిరాహార దీక్ష ఈరోజుతో 21వ రోజుకు చేరింది. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలన్న డిమాండ్‌తో ఆయన ఆమరణ దీక్ష చేస్తున్నట్టు సంఘాలు తెలిపాయి. ఈ ఉద్యమానికి దేశవ్యాప్తంగా గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, జజ్జనక కళా మండలి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం లాంటి అనేక సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల హక్కులు రక్షించేందుకు బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఉద్యమానికి దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి నాయకులు, సంఘాలు మద్దతు తెలుపుతున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం నుండి మాత్రం స్పందన లేకపోవడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. "ఇక్కడి నాయకులు, సంఘాలు తాము ముడిపడనట్టుగా మౌనంగా ఉన్నారు," అని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాత్మా గాంధీని మేమెన్నడూ చూడలేదు. మహాత్మా జ్యోతిరావ్ పూలే పేరుకూడా బీసీలలో సగం మందికి తెలియదు. అలాంటి సమాజంలో సిద్దేశ్వర్ నేటి మహాత్ముడిలా ఉద్యమిస్తున్నారు. మేమంతా ఆయన వెంటే ఉన్నామని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి.యల్. యాదగిరి తెలిపారు.

## విద్యార్థులకు లంచ్ బాక్స్ టోపీలు అందజేత



**మణికొండ,ఏప్రిల్22(జనంసాక్షి):** విద్యార్థులు కష్టపడి చదువుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని మణికొండ మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మణికొండ మండల పరిషత్ పాఠశాలలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఖాజాగూడ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో 120 లంచ్ బాక్స్ బ్యాగ్స్, టోపీలు విద్యార్థులకు కావలసిన స్టేషనరీ పరికరాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కుమార్ , లక్ష్మి శ్రీ నాయకులు శ్రవణ్ కుమార్ , విజయ్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికి కాంగ్రెస్ చేసిన సేవలు మరువలేం



**రాజేంద్రనగర్, ఏప్రిల్22(జనంసాక్షి):** భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ పేర్కొన్నారు మంగళవారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట ఖానాపూర్ గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడిమల్కాపూర్ ఏఎంసి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ల తో కలిసి జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తూ అనునిత్యం పాటుపడుతున్నారని ఇంటింటికి రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలను దేశానికి కాంగ్రెస్ చేసిన సేవలను వివరిస్తూ అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, వినోద్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్



**మొయినాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి):** నాయిబ్రాహ్మణులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండల నాయిబ్రాహ్మణులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం మంత్రి కార్యాలయంలో నాయిబ్రాహ్మణ నాయకులు పొన్నం ప్రభాకర్ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు నాయిబ్రాహ్మణుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేస్తు గత ప్రభుత్వ హయాంలో నాయిబ్రాహ్మణులకు ఉచిత కరెంటు అందించారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కరెంటు బిల్లులు కట్టాలని అధికారులు వేధిస్తున్నారని వివరించారు. మంత్రి స్పందిస్తు కరెంటు బిల్లులకు ఎవరైనా వస్తే వాట్సప్ కాల్ ద్వారా ఈ నెంబర్కు ఫోన్ చేయాలని తెలిపినట్లు వివరించారు. నాయిబ్రాహ్మణులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మంగలి నరేందర్, పి.రాజు, బాబురాజు, మంగలి మహేందర్ తదితరులున్నారు.

## తెలంగాణ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రబంజనం




**తాండూరు ఎప్రిల్ 22(జనంసాక్షి):** పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాల విద్యార్థులు జిల్లా మరియు తాండూర్ నియోజకవర్గాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ రెడ్డి పేర్కొన్నారు . మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణారెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణారెడ్డి మాట్లాడుతూ విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు బైపీసీలో 992 మార్కులు సాధించి జిల్లా మరియు తాండూర్ నియోజకవర్గ స్థాయిలో టాపర్గా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా సెకండ్ ఇయర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను ఎ. అక్షిత 989 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. అదేవిధంగా డి.శ్రీలత 986/1000, తేజస్విని 985/1000, మార్కులు సాధించి టాపర్గా నిలువగా బైపీసీలో 1000 మార్కులకు గాను బి.మమత 992 మార్కులు సాధించగా, శ్వేతా శ్రీ 983/1000, అనూష 982/1000 మార్కులు సాధించి తాండూర్ టాపర్గా నిలిచారు. అదేవిధంగా ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను దీక్షిత 467 మార్కులు సాధించి తాండూర్ టాపర్గా నిలిచింది. ఆలాగే స్పందన 467/470, వైష్ణవి 462/470, మార్కులు సాధించే టాపర్గా నిలిచారు .బైపీసీలో 440 మార్కులకు గాను భార్గవి 438 మర్కులు సాధించే టాపర్గా నిలవగా, విజయ లక్ష్మి 435/440, చంద్రకళ 433/440 మార్కులు సాధించి జిల్లా తాండూర్ స్థాయిలో టాపర్గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు .ఈ సందర్భంగా తమకు ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కళాశాల సెక్రటరీ రమణ కుమార్ సహకారంతో కళాశాల లో విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని సౌకర్యాలతో విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి. సరిత ఏటీపీ, డాక్టర్ లక్ష్మి ఆర్య దీప్తి వార్డెన్, రాఘవేందర్, రామకృష్ణ రత్నకుమారి పల్లవి మరియు మల్లికార్జున్ కళాశాల సిబ్బంది తదితలు ఉన్నారు.

# అక్రమం కాస్తా సక్రమం అవుతుంది

- **దబ్బులు ఇవ్వకుంటే కూల్చివేతలు, ఇస్తే అభయ హస్తాలు**
- **దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అధికారుల అక్రమార్జన**













**కీసర, ఏప్రిల్ 22(జనంసాక్షి):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. అక్రమ నిర్మాణాలు అంటూ ఇటీవలే అధికారులు కూల్చివేసిన నిర్మాణాలు రోజుల వ్యవధిలోనే తిరిగి నిర్మాణాలు జరుపుకున్నాయి. ఇందుకోసం కమిషనర్, టీపీవోలకు భారీగా ముడుపులు ముట్టాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూల్చిన కొద్ది రోజులలోనే తిరిగి విజయవంతంగా పూర్తి చేసుకున్న నిర్మాణాలు ఈఆరోపణలను నిజం చేస్తున్నా

**డబ్బులిస్తే ఓకే.. లేకుంటే కూల్చుడే..**

మున్సిపల్ అధికారులకు డబ్బులిస్తే అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడరని, లేకపోతే కూల్చివేతలు చేపట్టి డబ్బులు ముట్టిన తర్వాత తిరిగి నిర్మాణం చేసుకునేందుకు అభయ హస్తం ఇస్తున్నారని స్థానికులు అంటున్నారు. సామాన్యులు ఇల్లు నిర్మాణం చేసుకుంటే హడావిడి చేసి కూల్చేసే అధికారులకు మున్సిపాలిటీలో యధేచ్చగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు కనిపించకపోవడం విశేషం.

**కూల్చినవి, తిరిగి నిర్మాణాలు:**

కెఎస్ఆర్ టౌన్‌షిప్‌లో అనుమతులు లేవంటూ ఇటీవలే కూల్చిన వ్యాపార సముదాయాల నిర్మాణాలు తిరిగి విజయవంతంగా నిర్మాణం జరుపుకొన్నాయి. అలాగే ప్రగతినగర్‌లో కూల్చిన షెడ్ తిరిగి విజయవంతంగా నిర్మాణం పూర్తి చేసుకుంది. అహ్మద్‌గూడ నుండి ఆర్‌జీకే కాలనీ వెళ్ళే రోడ్డులో సెల్లార్ నిర్మాణం కొనసాగుతుంది. చీర్యాల్ చౌరస్తా నుండి కీసరకు వెళ్లే దారిలో బ్రేక్ టైం పక్కనే సెల్లార్ నిర్మాణం జరుగుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. గతంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌ను, ఇటీవలే పక్కనే ఉన్న నాగారం మున్సిపాలిటీలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి అవినీతి అధికారులను రెడ్ హాండెడ్‌గా పట్టుకున్న విషయం విదితమే. ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తే.. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో మరోసారి అవినీతి అధికారులు పట్టుబడే అవకాశం లేకపోలేదని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, సీడీఎంఎ అధికారులు దృష్టి సారించి, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అవినీతి అధికారుల భరతం పట్టాలని మున్సిపల్ వాసులు కోరుకుంటున్నారు.

# కార్మికుల కడుపు కొట్టి సంపన్నులకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వంపై ఆందోళనలు పోరాటాలు నిర్వహించాలి




ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

**శంషాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజులపాటు జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాల్గవ మహాసభలు మంగళవారం చివరి రోజు కావడంతో ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో పాటు పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు. కార్మిక వర్గం తమ న్యాయమైన కోరికల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ దానికి నాంది కావాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కార్మికులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీతో ప్రజల మీద భారాలు మోపుతూ కార్పొరేటర్ సంపన్న వర్గాలకు దోచిపెడుతుంది. ఈ పది సంవత్సరాల కాలంలో ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు కొనుక్కోలేని పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎడాపెడా ధరలు పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు తీవ్ర అసంతృప్తి ఉన్నప్పుడు వారి ఆలోచనను దారి మళ్లించడానికి మతాన్ని దేవుడిని రాజకీయాల్లోకి తెచ్చి పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు. ప్రశ్నించే రాజకీయ పార్టీల పైన నాయకుల పైన ఈడి సిబిఐ లాంటి సంస్థలను పంపి భయభ్రాంతులకు గురిచేస్తుంది. రాజకీయంగా నిర్బంధాన్ని ప్రదర్శించడం హేయమైన చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు రోజుకు 10, నుండి 12 గంటలు పని చేస్తూ అందమైన మేడలను నిర్మిస్తున్నారు. వీరికి ఉండడానికి ఇల్లు కూడా లేదుని ఆయన ఆవేదన చెందారు. ఇలాంటి భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో మంచి నిర్ణయాలు తీర్మానాలు చేసి వచ్చే కాలంలో ప్రభుత్వాలపైన తిరుగుబాటు చేయాలి. పోరాటం ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.ఈ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, పల్లా దేవేందర్ రెడ్డి, గన్నార రమేష్,ప్రవీణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షులు రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు దత్తు నాయక్, చందు యాదవ్, మల్లేష్, వడ్ల సత్య నారాయణ, హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, కే నరసింహారెడ్డి ,నర్రగిరి, అన్నపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న మాజి మంత్రి సబితారెడ్డి



**మొయినాబాద్, ఏప్రిల్ 22(జనం సాక్షి):** రాజకీయాల్లో విలువలను నిర్మాణం చేసి ఎంతో మందిని రాజకీయ నాయకులను తయారు చేసి ఆదర్శ నాయకుడిగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి నిలిచారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ హోంమంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి వర్ధంతి కార్యకరమాన్ని మంగళవారం నిర్వహించారు. మొయినాబాద్ మున్సిపాటి కేంద్రంతో పాటు చిలుకూరు, మొయినాబాద్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామాల్లో వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా సబితారెడ్డి, తనయుడు కౌశిక్రెడ్డిలు పాల్గొని ఇంద్రారెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఇంద్రారెడ్డికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థి నాయకునిగా ఎదిగి రాజకీయ లక్షణాలు ఇంద్రారెడ్డి పెంచుకున్నారని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానాన్ని గ్రామ స్థాయి నుంచి ప్రారంభించి ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాధించుకుని ఎంతో మంది రాజకీయ నాయకులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని తెలిపారు. పట్లోళ్ల కుటుంబం రాజకీయంగా ఎదగడానికి చేవెళ్ల ప్రజలు రాజకీయంగా అండగా నిలిచారని చేవెళ్ల ప్రజలకు రుణపడి ఉంటామని చెప్పారు. చేవెళ్ల ప్రజలకు పట్లోళ్ల కుటుంబం జీవితాంతం రుణపడి సేవలు చేస్తామని తెలిపారు. అదే విధంగా నక్కలపల్లి, నాగిరెడ్డిగూడ గ్రామాల్లో ఇంద్రారెడ్డి వర్ధంతి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నర్సింహ్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చారెడ్డి వెంకట్రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీహరియాదవ్, వెంకట్రెడ్డి, సుధాకర్యాదవ్, ఎంఎ రావూఫ్, కోట్ల నరోత్తంరెడ్డి, రవియాదవ్, పురాణం వీరభద్రస్వామి,జయవంత్, నర్సింహ్మాగౌడ్, గణేష్రెడ్డి, షేక్ మహబూబ్, కొత్తపల్లి తిరుపతిరెడ్డి కుంటం సైపాల్ రెడ్డి మన్నె ప్రభాకర్ రెడ్డి జితేందర్ రెడ్డి నాగరాజ్ కృష్ణ గౌడ్ మాజీ చైర్మన్ ఎంపీటీసీల ఫోరం మండల మాజీ జగన్మోహన్రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ డప్పు రాజు,పాల్గొన్నారు.

# వేసవిలో నీటి కొరత లేకుండా చర్యలు

- గ్రామాల్లో బోర్ల మరమ్మత్తులు చేయండి రాజీవ్ యువ వికాస్ సన్న బియ్యంకు ప్రాధాన్యత ఇవ్వండి
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22 (జనంసాక్షి):** జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్యలు పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగమించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మత్తు పనులను చేపట్టాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందించే ఓహెచ్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ సూచించారు. సన్న బియ్యంను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. సన్న బియ్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం వివరించారు. తదనంతరం సంక్షేమ వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామాగ్రిని అందజేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన శ్రీ చైతన్య కళాశాల

**చేవెళ్ల,ఏప్రిల్ 22(జనంసాక్షి):** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలతాల్లో చేవెళ్ల మండకేంద్రంలోని ఆయా కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీచైతన్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. స్టేట్ సెకండ్ ర్యాంక్ సాదించిన విద్యార్థులు ఎంపీసీ కిరణ్ గౌడ్, 487/470 , బైపీసీ మణితేజ్ గౌడ్, 427/440, సీఈసీ సంజన 467/500 ఉత్తమ ఫలితాలు సాదించారు. ద్వీతీయ సంవత్సర విద్యార్థులు ఎంపీసీ సంజన 993/1000, ఎంఈసీ సయ్యద షీయ 978/1000, హెచ్ఎసీలో ప్రశాంత్ 905/1000 ఉత్తమ పలితాలను సాదించారు. మంచి ఫలితాలు సాదించినందకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, డైరెక్టర్ రఘు, మనోహర్ రెడ్డిలు అభినందించడంతో పాటు తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధింన వివేకానంద కళాశాల విద్యార్థులు తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో చేవెళ్ల ఆదర్శ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఎంపీసీలో శృతిలయ 460/470, బైపీసీలో స్పందన 417/400, ఎంపీసీలో సర్పాజిత్ 974/1000, మార్కులు సాధించారు విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు.

# భూభారతి చట్టం సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుంది

- పేద రైతుల కన్నీళ్లను తుడిచేందుకే భూభారతి చట్టం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**యాచారం,(జనంసాక్షి):** భూభారతి చట్టం-2025 రైతులకు చుట్టంలా సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవరం యాచారం మండల కేంద్రములోని సాయి శరణం గార్డెన్‌లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి’ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం - 2025 భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వం రైతుల, పేదల, మహిళల, యువత కోసమే కట్టుబడి పని చేస్తోందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈకార్యక్రమంలో అర్డిఒ అనంతరెడ్డి, జిల్లా డిసిసిబి అధ్యక్షులు కోత్తకుర్మ సత్తయ్య, ఇబ్రహింపట్నం మార్కేటు కమిటి చైర్మెన్ గురునాథ్ రెడ్డి, చైన్ చైర్మేన్ మంఖాల కరుణాకర్, తహశిల్దారు అయ్యప్ప, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మన్కు నర్సింహ్మా, గులాం అక్బర్, మాజి వైస్ ఎంపిపిలు శ్రీనివాన్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, ఉప్పల భాస్కర్ , అమృతాసాగర్, లక్ష్మివతి గౌడ్ అరవింద్ నాయక్, ముత్యాల వెంకట్ రెడ్డి, వరికుప్పల నుధాకర్, మోటే శ్రీశైలం, ముచ్చర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఫార్మా భాదిత రైతుల సమస్యలను పరిష్కరించాలి.. ఎంఎల్ఎ మల్ రెడ్డి రంగారెడ్డిని కోరిన ఫార్మా వ్యతిరేక పోరాట సమితి నాయకులు  ఫార్మా భాదిత రైతుల సమస్యలను వరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫార్మాసిటీ గ్రామాలైన మేడిపల్లి, నానక్ నగర్, తాడివర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన ఫార్మా ఉద్యమ నాయకులు, రైతులు యాచారం మండల కేంద్రంలోని సాయిశరణం గార్డెన్ వద్ద నిర్వహిస్తున భూ భారతి అవగాహల నడస్సు వద్దకు పెద్దెత్తున తరలి వచ్చిచారు. భూభారతి అవగాహణ నదస్సులో ఫార్మా వ్యతిరేఖ ఉద్యమ నాయకులు అందోళన చేస్తారని గమనించిన పోలీసులు ఇబ్రహీంపట్నం ఎసిపి కెవివి రాజు, గ్రీన్ ఫార్మాసిటి సీఐ కృష్ణం రాజు, అధ్వర్యంలో పోలీసులు పెద్దెతున అక్కడికి చేరుకున్నారు. ఎసిపి నూచన మేరకు ఎంఎల్ మల్ రెడ్డి రంగారెడ్డి తో మాట్లాడించారు. రైతులకు అండగా ఉంటామని, రైతుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయిస్తాం, రైతు బంధు వచ్చే విధంగా చూస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. రైతులందరికి రైతుబరోసా వచ్చేవిధంగా చూస్తానన్నారు. దీంతో రైతులు శాంతించారు. రైతులకు అండగా ఉంటామని, రైతుల వక్షాన నిలబడి పోరాటం చేస్తానని అన్నారు.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- కౌకుంట్లలో ఘనంగా ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి వేడుకలు





**చేవెళ్ల,ఏప్రిల్ 22 (జనంసాక్షి):** మాజీ హోంమంత్రి కీర్తిశేషులు పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధన కృషి చేద్దామని మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి వేడుకలను కౌకుంట్లలో  ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల, ఇంద్రా రెడ్డి నగర్, చిట్టెం పల్లి గేట్, కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ఇంద్రారెడ్డి అభిమానులు ఆయన విగ్రహాలకు సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇంద్రారెడ్డి అందరికి దూరమై 25 సంవత్సరాలు అవుతున్న ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. చేవెళ్ల అంటేనే గుర్తొచ్చేది పట్లోళ్ల ఇంద్రారెడ్డి పేరు అని చేవెళ్ల ప్రాంతానికి ఆయన చేసిన మంచి ప్రజలతో అయినా పెనవేసుకున్న బంధాలు ఇప్పటికీ చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో దేశమొల్ల ఆంజనేయులు, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, కొంపల్లి అనంత్ రెడ్డి, షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, మంగలి యాదగిరి, ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు అంజన్ గౌడ్, నరహరి రెడ్డి, మల్ రెడ్డి, గోపాలకృష్ణ, వెంకటయ్య, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, నాగేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, బక్కారెడ్డి మాణిక్య రెడ్డి, వెంకటేష్ గుప్తా,కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మహేందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకటేష్, ప్రవీణ్, ఇంద్రారెడ్డి అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేసిన గురువులను ఎన్నటికి మరవద్దు రాష్ట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి




**మొయినాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి):** ఉద్యోగ రిత్య పదవీ విరమణ సహజమేనని విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను పిల్లలు ఎన్నడు మరచి పోలేరని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, ఎస్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ.పోచయ్యలు అన్నారు. మంగళవారం హిమాయత్నగర్ చౌరస్తాలోని విజయ్ ఠాగూర్ ఫంక్షన్హాల్లో హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తున్న పర్వతపల్లి కళావతి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వాలన చేసి వారు మాట్లాడుతూ ఉద్యోగంలో సక్రమంగా విధులు నిర్వహించి. న్యాయం చేసినప్పుడే వారిని ఎన్నటికి మరచిపోలేరని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందుతున్న కళావతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పొందారని గుర్తు చేశారు. మండలంలో బాకారం, అజీజ్నగర్, హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆమె ఎన్నో సంవత్సరాలుగా పని చేశారన్నారు. ప్రస్తుతం హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 14 సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగడం ఆమెను అభినందించారు. వివిధ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నాయకులు తరలివచ్చి ఆమెను సన్మానించారు. అనంతరం పదవీవిరమణ పొందిన కళావతి జనార్ధన్ మాట్లాడుతూ అందరి అభిమానంతోనే ఇన్ని రోజులు పాఠశాలలో పని చేయడం జరిగిందని అందరితో కష్టసుఖాలు పంచుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి తనవంతు కృషి అందించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ విద్యాధికారి వెంకటయ్య, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, ఎస్బిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచయ్య, టీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, లక్ష్మారెడ్డి, మహేందర్ ముదిరాజ్ కొత్తపల్లి తిరుపతిరెడ్డి సుధాకర్ యాదవ్ వెంకటేష్ గౌడ్ నరహరి ఆంజనేయులు రాఘవరెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.